జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | ఆదివారం 19 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 161 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: కుమార షష్ఠి, హోరాలు సూర్యోదయం: 5:35 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 10:08 । చంద్రాస్తమయం: 10:28 తిథి: శుద్ధ పంచమి ఉ. 7:36 వరకు, తదుపరి షష్ఠి నక్షత్రం: ఉత్తర రా. 10:35 వరకు, తదుపరి హస్త యోగం: పరిఘ రా. 12:18 వరకు, తదుపరి శివ కరణం: బాలువ ఉ. 7:36 వరకు, తదుపరి కౌలవ రా. 7:21 వరకు, తదుపరి తైతిల

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కార్తెలన్నీ కరిగె.. కన్నీరే మిగిలె

జాడలేని వానలు..
ఎండుతున్న పంటలు
దిగాలు చెందుతున్న కర్షకులు

పోతంగల్/కోటగిరి

కార్తెలు కరిగి పోతున్నాయి.. వానలు ముఖం చాటేశాయి. ఎండలు దంచుతుంటే పంటలు ఎండుతున్నాయి. కాలం కలిసి రాకపోవడంతో రైతులకు కన్నీళ్లే దిక్కయ్యాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్నదాతలు తల్లడిల్లిపోతున్నారు. సాగునీరు లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చుక్కనీరు లేక చెరువులు, కుంటలు వెలవెలబోతుండగా, భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎత్తి పోతున్నాయి. దీంతో నీళ్లు లేక పంటలు నేలచూపులు చూస్తున్నాయి.

**వాడుతున్న పంటలు..**

ఉమ్మడి జిల్లా రైతులు ఎప్పటిలాగే వర్షాలను నమ్ముకుని పంటలు సాగు చేశారు. అయితే, ఈసారి ఎల్‌నినో రూపంలో వచ్చిన పిడుగు కర్షకుల ఆశలను చిదిమేస్తున్నది. వానాకాలం ప్రారంభమై నెలన్నర దాటుతున్నా వానలు కురవక పోవడంతో ఆందోళనకు లోనవుతున్నారు. కండ్ల ముందే పంటలు ఎండుతుండడంతో దిగాలు చెందుతున్నారు. వరి, మక్క, సోయా, పసుపు, పత్తి, కంది తదితర పంటలు నీరందకు నేలచూపులు చూస్తున్నాయి. తొలకరి చినుకులు పలుకరించడంతో రైతులు ఉత్సాహంగా విత్తనాలు వేశారు.

కొద్దిపాటి వానలతో మక్క, సోయా, పత్తి మొలకెత్తాయి. అయితే, 20 రోజులుగా చినుకు జాడ లేకపోవడం, భూమిలో తేమ శాతం తగ్గడం, ఎండలు దంచికొడుతుండడంతో మొక్కలు వాడిపోతున్నాయి. ఒక్క పోతంగల్ మండలంలోనే 4 వేల ఎకరాల్లో సోయా సాగు చేయగా, నీటి వసతి లేక నేలచూపులు చూస్తున్నాయి. ఎంతో పెట్టుబడి పెట్టి పంటలు వేస్తే వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. నీటి సౌకర్యం ఉన్న కొంత మంది బోర్లతో నీరు పెట్టాలని చూస్తే కరెంటు కోతలు పెడుతున్నారని రైతులు చెబుతున్నారు.

**బోసిపోయిన చెరువులు, కుంటలు..**

వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు బోసిపోయాయి. కొత్త నీరు రాక, ఉన్న నీరు ఆవిరై తటాకాలు ఎండిపోయాయి. గతేడాది ఇదే సమయానికి నీటితో కళకళలాడిన చెరువులు నేడు కళావిహీనంగా మారాయి. చెరువుల్లో నీళ్లు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లు వట్టిపోతున్నాయి. చినుకు జాడ లేక.. ఏం చేయాలో రైతులకు పాలు పోవడం లేదు. ఆకాశంలో మేఘాలు జాడలేకుండా పోయాయి. నారు మడులు బోరుమంటున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వర్షాల కోసం పూజలు, జలాభిషేకాలు చేసి దేవుళ్లను వేడుకుంటున్నారు.



# ఇందల్వాయిలలో శ్రీ జగన్నాథ రథయాత్ర ప్రారంభం



- శ్రీ జగన్నాథ రథయాత్రకు భారీగా భక్తుల హాజరు
- భక్తులు సంయమనం పాటించాలి
- రథయాత్రకు ఎస్పై ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు
- రథయాత్రను ప్రారంభించిన సర్పంచ్ లోకాని గంగామని
- విడిసి ఇందల్వాయి విడిసి సభ్యులు జనం సాక్షి

# అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, సేవకు అవకాశం కల్పిస్తే కఠిన చర్యలు




కామారెడ్డి జిల్లాలో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్న హోటళ్లు, మెస్‌లు, దాబాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటళ్లు, మెస్‌లపై ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎదురుగా ఉన్న లక్ష్మీ మెస్‌లో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండానే మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తూ మెస్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మెస్ నిర్వాహకుడు లింబయోల దిలీప్ రెడ్డిపై సంబంధిత ఎక్సైజ్ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇస్రోజీవాడిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్లు

## లబ్ధిదారులు నాణ్యతతో త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి: గ్రామ ప్రజాప్రతినిధులు

కామారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస గృహాలు అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ కొప్పుల కిషన్ మరియు శ్రీమతి సోమారం నర్సవ్వ గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సంబంధిత స్థలాల్లో మార్కౌట్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకొని, నిర్దేశించిన నిబంధనల మేరకు గృహ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సక్రమంగా వినియోగించుకొని నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తే ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కల సాకారమవుతుందని అన్నారు.



# ఇందల్వాయిలలో శ్రీ జగన్నాథ రథయాత్ర ప్రారంభం




**శ్రీ జగన్నాథ రథయాత్రకు భారీగా భక్తుల హాజరు**
**భక్తులు సంయమనం పాటించాలి**
**రథయాత్రకు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు**
**రథయాత్రను ప్రారంభించిన సర్పంచ్ లోకాని గంగామని విడిసి**
**ఇందల్వాయి విడిసి సభ్యులు జనం సాక్షి**

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) జులై. 18** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఇస్కాన్ కంటెశ్వర్ వారి ఆధ్వర్యంలో ఇందల్వాయి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను శనివారం మధ్యాహ్నం గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం,గ్రామ అభివృద్ధి కమిటీ,రథయాత్ర కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ రథయాత్రకు వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు హాజరయ్యారు. శ్రీ జగన్నాథ రథ స్వామిని వ్రతాన్ని లాగుతూ హరే రామ హరే కృష్ణ అంటూ కృష్ణ జపం చేస్తూ డప్పు వాయిద్యాలతో నోకియాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పారు. సంవత్సరానికి ఒకసారి జరిపే ఈ జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని ప్రజలు జగన్నాథ స్వామి ఆశీస్సులు పొంది స్వామివారి ప్రసాదం తీసుకోవాలని సూచించారు. స్థానిక ఎస్సై బి సుమలత ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. రథయాత్రకు వచ్చిన. రథయాత్ర పూర్తయినా అనంతరం గంగపుత్ర ఫంక్షన్ హాల్ లో భోజన భోజనాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు



# అనుమతులు లేకుండా బండలు పగులగొడుతున్నారంటూ గ్రామస్తుల ఆందోళన



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జులై.18** ఇందల్వాయి, నల్లవెల్లి: ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ఐలయ్య అనే వ్యక్తి సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే మారణాయుధాలు, భారీ పరికరాలతో బండలను పగులగొడుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ చర్యల వల్ల పెద్ద శబ్దాలు, రాళ్లు ఎగిరిపడే ప్రమాదం ఏర్పడి, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వారు వాపోతున్నారు. ఎలాంటి అధికారిక అనుమతి లేకుండా తన ఇష్టానుసారంగా బండలను తొలగిస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణమే ఈ కార్యకలాపాలను నిలిపివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గమనిక: పై కథనం గ్రామస్తులు చేసిన ఆరోపణల ఆధారంగా రూపొందించబడింది. సంబంధిత వ్యక్తి లేదా అధికారుల స్పందన అందినట్లయితే, దానిని కూడా వార్తలో చేర్చడం జర్నలిస్టిక్ సమతుల్యతకు అనుకూలంగా ఉంటుంది.

# ఎంపీపీఎస్ ఇస్రోజీవాడి పాఠశాలకు 25 డ్యూయల్ డెస్కులు అందజేసిన ఎమ్మెల్యే

**కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కే.పీ. రాజారెడ్డి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 18 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో కూర్చొని ఆనందంగా విద్యాభ్యాసం కొనసాగించాలనే లక్ష్యంతో కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారు తన తండ్రి స్వర్గీయ కే.పీ. రాజారెడ్డి గారి స్మారకార్థం నిర్వహిస్తున్న కే.పీ. రాజారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ ఇస్రోజీవాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 25 డ్యూయల్ డెస్కులను అందజేశారు. ఈ డెస్కులు పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఇప్పటి వరకు ఎదుర్కొంటున్న కూర్చునే సౌకర్యాల సమస్యకు వీటితో పరిష్కారం లభించిందని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై చిన్నారులు సౌకర్యవంతంగా కూర్చొని మరింత ఆసక్తితో చదువుకునే అవకాశం కలుగుతుందని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని స్థానికులు ప్రశంసించారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీపీఎస్ ఇస్రోజీవాడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని--విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారికి, అలాగే కే.పీ. రాజారెడ్డి సేవా ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, సేవకు అవకాశం కల్పిస్తే కఠిన చర్యలు

**కామారెడ్డిలో ఎక్సైజ్ శాఖ దాడులు**
**మెస్ నిర్వాహకుడిపై కేసు నమోదు**




**కామారెడ్డి, ప్రతినిధి జూలై 18 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లాలో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్న హోటళ్లు, మెస్‌లు, దాబాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటళ్లు, మెస్‌లపై ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎదురుగా ఉన్న లక్ష్మీ మెస్‌లో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండానే మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తూ మెస్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మెస్ నిర్వాహకుడు లింబయోల దిలీప్ రెడ్డిపై సంబంధిత ఎక్సైజ్ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, మెస్‌లు, దాబాలు లేదా ఇతర వాణిజ్య సంస్థల్లో అనుమతి లేకుండా మద్యం విక్రయించినా, మద్యం సేవించేందుకు అవకాశం కల్పించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతర తనిఖీలు కొనసాగిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, ఎస్సై విక్రమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఫరీద్, కానిస్టేబుళ్లు రాజు, దినేష్ పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

**నిర్మాణానికి ఆర్థిక స్థోమత లేనివారికి ఏజెన్సీల ద్వారా సహకారం**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో శనివారం ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియ చేపట్టారు. అలాగే ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీల ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు గృహ భద్రత కల్పించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ల ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రవీందర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు, వార్డు సభ్యుడు సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యమున, అశోక్, సాయిలు, డీకే స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లేష్, మహిపాల్, పోషయ్య, నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ కమిటీ చేపడుతున్న చర్యలను అభినందించారు.

# ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 18 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) ప్రతిమ సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గూడెం గ్రామపంచాయతీలో శనివారం రైతులకు “వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు” అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా మొక్కజొన్న, జొన్న, రాగులు, సజ్జలు, కంది, పెసర, మినుములు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అదేవిధంగా, తక్కువ నీటి లభ్యత ఉన్న బోర్లను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు మల్చింగ్ పద్ధతితో పాటు మైక్రో ఇరిగేషన్ (డ్రిప్, స్ప్రింక్లర్) విధానాలను అనుసరించాలని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు కూరగాయల సాగు, ఇతర ఉద్యాన పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం వల్ల రైతులు నష్టాలను తగ్గించుకోవడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ తమ భూముల్లో నీటి లభ్యతను అంచనా వేసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ప్రతిమ సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు కూడా పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. గ్రామస్థులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.



# ఇస్రోజీవాడిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్లు

### లబ్ధిదారులు నాణ్యతతో త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి: గ్రామ ప్రజాప్రతినిధులు

**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస గృహాలు అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ కొప్పుల కిషన్ మరియు శ్రీమతి సోమారం నర్సవ్వ గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సంబంధిత స్థలాల్లో మార్కౌట్లు ఇవ్వడం జరిగింది.





ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకొని, నిర్దేశించిన నిబంధనల మేరకు గృహ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సక్రమంగా వినియోగించుకొని నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తే ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కల సాకారమవుతుందని అన్నారు.

ఉపసర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, గ్రామంలో మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. గృహ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారమే నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించి, నిర్మాణ దశల వారీగా ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను అనుసరించాలని సూచించారు. నిర్మాణంలో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లి పెద్దమనేవ్వ, షేక్ అజీజ్, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మదాని నవీన్ కుమార్, చెట్కూరి ప్రణీత్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి సుదర్శన్, కనకంటి చిన్నసాయిలు, చెట్కూరి అశోక్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం ముగింపులో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శవంతమైన గృహాలను నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. గ్రామంలో మంజూరైన అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తై ప్రతి అర్హ కుటుంబం సొంత ఇంటిలో నివసించే రోజు త్వరలోనే రావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎంపీడీవో హేబ్సిబ రాణి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల ఎంపీడీవో హేబ్సిబ రాణి జన్మదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు కలిసి కేక్ కట్ చేసి ఎంపీడీవోకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటలపల్లి గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్, క్యాసంపల్లి సర్పంచ్ అడప శ్యామ్, ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్ పాల్గొని ఎంపీడీవో హేబ్సిబ రాణికి పుష్పగుచ్ఛం అందజేసి, ఆమె ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, కామారెడ్డి మండల అభివృద్ధికి ఎంపీడీవో హేబ్సిబ రాణి సమర్థవంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆమె సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొని ఎంపీడీవోకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు చేయాలి

### కోటాల్‌పల్లి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు

### నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు



**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలంలోని కోటాల్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, తక్కువ వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా జొన్న, మొక్కజొన్న, సజ్జలు, కంది, పెసర, మినుములు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలు తక్కువ నీటితో మంచి దిగుబడిని అందించడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని కోరారు. గ్రామంలో వ్యవసాయాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో గ్రామ రైతులు జొనకంటి కిష్టయ్య, జొనకంటి రవి, బచ్చుగారి లక్ష్మణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సురేఖ, సునీత, గ్రామ రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులు అడిగిన పలు సందేహాలకు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి సమాధానాలు ఇచ్చి, శాస్త్రీయ పద్ధతుల్లో ఆరుతడి పంటల సాగుపై పలు సూచనలు చేశారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణ చేపట్టాలి

### రంగంపేటలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

### వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటల సాగుతో నష్టాలను తగ్గించుకోవాలి : వ్యవసాయ అధికారులు





**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా పంటల వైవిధ్యీకరణ చేపట్టి తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. రామారెడ్డి మండలంలోని రంగంపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌నినో ప్రభావం -- పంటల వైవిధ్యీకరణపై రైతుల అవగాహన కార్యక్రమంలో ఈ విషయాలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ ఏడీఏ సుధ మాధురి, వ్యవసాయ అధికారి (ఏ ఓ) బి. భానుశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) రానీ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే పంటల సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు.

వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని, నీటి ప్రతి చుక్కను పొదుపుగా ఉపయోగించే పద్ధతులను అనుసరించాలని అధికారులు వివరించారు. సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ, నేల తేమ సంరక్షణ వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు కంది, పెసర, మినుము, ఆముదం, పొద్దుతిరుగుడు, సజ్జలు, రాగులు వంటి తక్కువ నీటి అవసరం ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలు వర్షాభావ పరిస్థితుల్లో కూడా మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని, మార్కెట్‌లో కూడా మంచి గిరాకీ ఉండటంతో రైతులకు లాభదాయకంగా ఉంటాయని వివరించారు. అలాగే వరి సాగు విస్తీర్ణాన్ని పరిస్థితులకు అనుగుణంగా తగ్గించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. రైతులు పంటల బీమా, వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పాటించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఎల్‌నినో ప్రభావం, పంటల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, మార్కెటింగ్ తదితర అంశాలపై తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, పంటల నిర్వహణ పద్ధతులను అధికారులు వివరించారు.

ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ సర్పంచ్, ఎల్లారెడ్డి ఏడీఏ సుధ మాధురి, రామారెడ్డి ఏఓ బి. భానుశ్రీ, ఏఈఓ రానీ, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో అధికారులు మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులను సవాలుగా కాకుండా అవకాశంగా మలుచుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే రైతులు మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావచ్చని తెలిపారు.

# ఆర్ఎంపిపిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ కామారెడ్డి డివిజన్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ అజీజ్ ఏకగ్రీవ ఎన్నిక




**కామారెడ్డి ప్రతినిధి , జూలై 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఆర్ ఎం పి డ పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వర్ రావు సమక్షంలో, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నిజ్జన విఠల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కామారెడ్డి డివిజన్ జిల్లా అధ్యక్షుడిగా మాచారెడ్డి మండలం సోమారంపేట గ్రామానికి చెందిన ప్రముఖ పి ఎం పి వైద్యులు షేక్ అజీజ్ను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన షేక్ అజీజ్‌కు సమావేశంలో ఘన సన్మానం నిర్వహించారు. శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరిస్తూ నాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్ అజీజ్ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరియు అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆర్ ఎం పి పి ఎం పి వైద్యుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు అసోసియేషన్ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సభ్యులందరినీ ఐక్యంగా తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ వైద్యుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆర్ ఎం పి  పి ఎం పి వైద్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ షేక్ అజీజ్ నాయకత్వంలో కామారెడ్డి డివిజన్‌లో అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలుపుతూ విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హన్మంతరావు, హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు కంటే సాయిన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అశోక్ రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతాల బుచ్చిరెడ్డి, దాసరి మాణిక్యం, ప్రసాద్, వివిధ మండలాల ప్రతినిధులు, ఆర్ ఎం పి పి ఎం పి వైద్యులు, అసోసియేషన్ నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సొంత నిధులతో ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలకు 25 డ్యూయల్ డెస్కుల పంపిణీ

కె.వి. రాజారెడ్డి పేరుమీద విద్యార్థులకు విలువైన కానుక

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే మరో అడుగు



**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారు తమ సొంత నిధులతో, తన తండ్రి కె.వి. రాజారెడ్డి గారి స్మారకార్థం కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు 25 డ్యూయల్ డెస్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మంచి సౌకర్యాలతో చదివే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ డ్యూయల్ డెస్కులను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు నేలపై కూర్చుని చదివే పరిస్థితులు తొలగి, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతా యని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సేవా దృక్పథాన్ని అభినందించారు. విద్యాభివృద్ధి కోసం ఆయన నిరంతరం చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం వల్ల విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యంత అవసరమైన సమయంలో 25 డ్యూయల్ డెస్కులను అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ సహాయంతో విద్యార్థులకు తరగతి గదుల్లో మరింత మెరుగైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా బీజేపీ నాయకులు అనిల్ రెడ్డి, పర్స మైపాల్, మల్లి గంగయ్య, చిటుకూరి రమేష్, లోకోటి ప్రణీత్, చిటుకూరి సాయిలు, మదూరి నాగేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే పలువురు బీజేపీ కార్యకర్తలు, యువ నాయకులు, గ్రామ పెద్దలు హాజరై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారికి, కె.వి. రాజారెడ్డి పేరుమీద ప్రభుత్వ పాఠశాలకు అందించిన ఈ విలువైన సహాయానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

**బీర్కూరు, ప్రజా జ్యోతి జూలై 18:** తాడ్ కోల్ కు చెందిన సంగెం విటల్ (43) కు బీర్కూరు మండల కేంద్రానికి చెందిన 20 ఏళ్ల క్రితం సంగం తుకారం ఇంటికి ఇల్లరికం రాగా అతని కూతురు రుక్మాబాయితో వివాహం జరిగింది. రుక్మాబాయి విట్టల్ కు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు సంతానం ఉంది. గత కొన్ని రోజులుగా విట్టల్ జులాయిగా తిరుగుతున్నాడు. శనివారం ఉదయం విట్టల్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో గల మోరి కాలువలో పడి మృతి చెందారు. విట్టల్ అక్క సత్యవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాములు తెలిపారు.

## తండ్రికి అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన కూతురు

**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన ఓ యువతి తన తండ్రి 50వ పుట్టినరోజున ఆయనకు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది. తన కలల బండిని కళ్ల ముందు చూసిన ఆ తండ్రి ఆనందంతో ఉప్పొంగిపోయారు. భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ హృద్యమైన దృశ్యాలను ఆ కూతురు వీడియో తీసి సోషల్ మీడియాలో పంచుకోగా, అది ఇప్పుడు వైరల్‌గా మారి లక్షలాది మంది హృదయాలను కదిలిస్తోంది.వివరాల్లోకి వెళితే.. నందిని కావేరి అనే యువతి తన తండ్రి పుట్టినరోజు కోసం కొన్ని వారాలుగా ఒక సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. ఇన్నాళ్లూ తన కుటుంబం కోసమే బతికిన నాన్నకు గుర్తుండిపోయే బహుమతి ఇవ్వాలని ఆమె నిర్ణయించుకుంది. పుట్టినరోజునాడు, మొదట వీడియో కాల్‌లో నవ్వుతూ 'హ్యాపీ బర్త్‌డే డాడీ' అని శుభాకాంక్షలు చెప్పింది. ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఆమె తండ్రిని ఇంటి బయటకు తీసుకువచ్చారు. అక్కడ ఒక పెద్ద వస్త్రంతో కప్పి ఉంచిన వస్తువును చూపించారు.ఏముందా అని ఆసక్తిగా ఆ గుడ్డను తొలగించిన తండ్రికి అక్కడ కొత్త మోటార్‌సైకిల్ కనిపించింది. దాన్ని చూసి ఆనందంతో ఆయన కళ్లలో నీళ్లు తిరిగాయి. తీవ్రమైన భావోద్వేగంతో అక్కడున్న భార్య, పిల్లలను ఒక్కొక్కరిగా ఆలింగనం చేసుకున్నారు. ఆయన్ను చూసి కుటుంబ సభ్యులు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ మధుర క్షణాలు అందరినీ కదిలించాయి.ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ నందిని ఒక ఎమోషనల్ పోస్ట్ రాసింది. "మా నాన్న తన జీవితాంతం మా కుటుంబానికే ప్రాధాన్యతనిచ్చారు. మాకు అన్నీ ఇచ్చారు కానీ తన కోసం ఏనాడూ ఏమీ అడగలేదు. అందుకే నేను ప్రతీ రోజూ కష్టపడి పని చేస్తున్నాను. ఆయన త్యాగాలకు, ప్రేమకు, నాపై ఉంచిన నమ్మకానికి ఇది ఒక చిన్న కృతజ్ఞత మాత్రమే" అని ఆమె పేర్కొంది. ఈ బహుమతి తన తండ్రి చేసిన త్యాగాలతో పోలిస్తే చాలా చిన్నదని, కానీ ఆయన మాకు ఎంత ఇష్టమో గుర్తుచేస్తుందని ఆశిస్తున్నానని తెలిపింది.

## ఏపీకి రికార్డులు అందంచిన వక్ఫ్

**హైదరాబాద్ :** రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న ఒక కీలక వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వేలాది వక్ఫ్ ఆస్తుల రికార్డులను తెలంగాణ వక్ఫ్ బోర్డు ఏపీకి అప్పగించింది. ఈ బదలాయింపుతో గత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి మొత్తం 3,503 ఫైళ్లు, 4,050 సర్వే కమిషనర్ నివేదికలు, రెండు అధికారిక గెజిట్ వాల్యూమ్‌లతో పాటు ఇతర కీలక పత్రాలను ఏపీ వక్ఫ్ బోర్డు అధికారులు స్వీకరించారు. ఇదొక చారిత్రక మైలురాయి అని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అవసరమైన కీలక ఆధారాలు ఇప్పుడు తమ వద్ద ఉన్నాయని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.2014లో రాష్ట్ర విభజన సమయంలో వక్ఫ్ చట్టం-1995 నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన రికార్డులు, ఆస్తులు, నిధులు బదిలీ కావాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియ దశాబ్ద కాలానికి పైగా స్తంభించిపోయింది.

# భూంపల్లి ఉన్నత పాఠశాలలో తడి-పొడి చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో విద్యార్థులే కీలక పాత్ర పోషించాలి : ప్రజాప్రతినిధులు, అధికారులు





**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని గ్రామ పంచాయతీ కార్యదర్శి సునంద తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తడి--పొడి చెత్త నిర్వహణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునంద, కారోబార్ రమేష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడాలంటే ప్రతి ఇంటి నుంచే చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రారంభం కావాలని, ఆ బాధ్యతను విద్యార్థులు తమ కుటుంబాలకు తెలియజేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సునంద మాట్లాడుతూ, ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్లాస్టిక్ మరియు వాటర్ బాటిళ్ల వంటి రీసైకిల్ చేయగల వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా వేరు చేయాలని వివరించారు. తడి చెత్తను కంపోస్ట్ చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేసి వ్యవసాయ భూముల్లో ఉపయోగించవచ్చని, దీని ద్వారా పర్యావరణానికి మేలు జరగడంతో పాటు రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని, శానిటరీ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి సురక్షితంగా పారవేయాలని, ప్లాస్టిక్ బాటిళ్లు మరియు ఇతర ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి రీసైక్లింగ్‌కు అందించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లలో మాత్రమే వేయాలని సూచించారు. పాఠశాల, ఇల్లు, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై చిన్నప్పటి నుంచే అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ విజయ పండరి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉమాదేవి, ముత్తెన్న, మాలతి, చింతల లింగం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థినీ--విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పాఠశాల మరియు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# చిన్న మల్లారెడ్డిలో ఎస్ఐఆర్ పరిశీలనకు ఎంపీడీవో, ఎమ్మార్వోల పర్యటన






**ఎంపీడీవో జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా శుభాకాంక్షలు**

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా, కామారెడ్డి మండలం: చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో మేడం ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, అభ్యంతరాల స్వీకరణ, సంబంధిత దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యక్రమం నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు ఎంపీడీవో మేడంకు ఘన స్వాగతం పలికి, ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశం ఇచ్చారు. నాటిన మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్వో మేడం కూడా గ్రామాన్ని సందర్శించి ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తుండటం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మరి సిద్ధరాములు, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న--లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు ఆసం శ్రీను, గోపాల్, కృష్ణ, భార్గవి, నర్సింలు, చందు, ప్రవీణ్, బాలమణి, గ్రామ కార్యదర్శి రాజేందర్, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు"ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శిస్తూ హైదరాబాద్ శివారులోని సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసింది. యువ సంగ్రామ సదస్సు పేరుతో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇకపై గతంలో చేసిన తప్పులు పునరావృతం కావని చెప్పుకొచ్చారు. నిరుద్యోగుల బాధ్యత తానే తీసుకుంటానని కూడా వెల్లడించారు.తెలంగాణ వచ్చిన తర్వాత చాలా జాగ్రత్తగా రాష్ట్రాన్ని పాలించామన్నారు కేటీఆర్. ఈ క్రమంలో చాలా తప్పులు జరిగాయని ఒప్పుకున్నారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయిన వారంతా ఇప్పుడు ఇంటింటికీ వెళ్లి చెప్పాలని పిలుపునిచ్చారు. ?లీ కాంగ్రెస్ నేతల మాటలు నమ్మలేదని చెప్పి ఢిల్లీ నుంచి నేతలను తీసుకొచ్చి ఇక్కడ యువతను మోసం చేశారని అన్నారు. ఇప్పుడు వారంతా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దమ్ముంటే ఇప్పుడు అశోక్‌నగర్‌కు రావాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన నోటిఫికేన్స్‌ను తాము భర్తీ చేసిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటుందని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు నోటిఫికేన్స్‌తో నిరూపిస్తూ తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. "వివిధ యూనివర్శిటీ నుంచి తరలి వచ్చారు. వివిధ కోచింగ్ సెంటర్‌ల నుంచి తరలి వచ్చారు. యువశక్తి శివమెత్తితో పోరాటాలు పోటెత్తుతాయి. మీరు గళాలు గర్జిస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి. రేపటి తరాన్ని దగా చేయవచ్చునా, ఒక మహాద్రోహాన్ని, జరిగిన మోసాన్ని గుర్తు చేసుకొని మోసకారులకు బుద్ధి చెప్పడానికి ఈ సమావేశం. ఇదే ప్రాంతంలో దగా జరిగింది. కాంగ్రెస్ 2023లో మీటింగ్ జరిగింది. ప్రియాంకా గాంధీ ఫేక్ కాగితం విడుదల చేశారు. దాన్ని యూత్ డిక్లరేషన్ అని పేరు పెట్టారు. యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు. ఒక్కటి కూడా నెరవేరలేదు. ఇంత మోసం చేసే వారిని ఏం అందమో ఆలోచించండి. జిత్తుల మారిన కాంగ్రెస్ యువతరాన్ని మోసం చేసింది. చైతన్యవంతులైన ప్రజలు కాంగ్రెస్ చేతిలో మోసపోయారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన నిరుద్యోగులు ఇప్పుడు బాధపడుతున్నారు. రెచ్చగొట్టి ఓట్లు వేయించుకొని నమ్మి నట్టేట ముంచిన వారికి బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇద్దామా? యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు లేకుండా పోతారనే మెసేజ్ వెళ్లాలి" అని అన్నారు. నిరుద్యోగ యువతతో పెట్టుకున్న రేవంత్ రెడ్డికి హిట్లర్ కంటే దారుణమైన పతనం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాగుపడింది కాంగ్రెస్ పెద్దలు, వారి బంధువులేనని అన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు.ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

# క్షేత్రస్థాయిలో పత్తి పంటలు పరిశీలన

**డాక్టర్ పి.వి. సత్యనారాయణపోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో పత్తి పంటల పరిశీలన**

**రైతులతో ముఖాముఖి సమావేశం**

**నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**



**సి.బెళగల్ :** కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని పోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటలను ఆచార్య ఎన్.జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ంఔఉఖీంఇ), గుంటూరు వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.వి. సత్యనారాయణ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనతో పాటు కర్నూలు సంయుక్త వ్యవసాయ సంచాలకురాలు (ఏఆం) పి.ఎల్. వరలక్ష్మి, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పలు పత్తి పొలాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి పంట పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వైస్ ఛాన్సలర్‌కు వివరించారు. మండలంలో అధిక శాతం రైతులు వర్షాధార పద్ధతిలోనే పత్తి సాగు చేస్తున్నారని, ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణం పూర్తిగా మారిపోవడం వల్ల పంట తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు భారీగా పెట్టినా దిగుబడిపై ఆశలు దాదాపు లేకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పంటలను పరిశీలించిన అనంతరం డాక్టర్ పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పత్తి సాగుపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ముఖ్యంగా జూన్ నెలలో విత్తిన పత్తి పంటల్లో మొక్కలు మొలకెత్తినప్పటికీ సరైన పెరుగుదల కనిపించలేదని తెలిపారు. చాలా చోట్ల మొక్కలు కేవలం 5 నుంచి 10 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే పెరిగాయని, చాలా తక్కువగా ఉండడంతో మొక్కల పెరుగుదల పూర్తిగా దెబ్బతినిందని వివరించారు మే నెలలో తొలకరి వర్షాలను నమ్ముకొని ముందుగానే విత్తనాలు వేసిన రైతులు పొలాలలో ప్రస్తుతం పూతదశ ప్రారంభమైనప్పటికీ మొక్కలు పూర్తిస్థాయిలో ఎదగక పోవడం వల్ల ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ మాత్రమే పూత రావడం పంటలో ఏకరూపత లేకపోవడం ఆందోళన కర్ర విషయమని పేర్కొన్నారు ప్రస్తుతం నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు తగినంత వర్షపాతం లేకపోవడం నేలలో తేమ కొరత వంటి కారణాలవల్ల పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు రైతులు అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంట ఆశించిన స్థాయిలో లేకపోవడం విచారకరమని అన్నారు ఈ సందర్భంగా రైతులు వైస్ ఛాన్సలర్ ను కలసి తమ సమస్యలను వివరించారు దాదాపు 80% పత్తి సాగు పూర్తిగా వర్షధారంగా జరుగుతుందని ఈ ఏడాది వర్షపాతం కారణంగా వేలాది ఎకరాల్లో పంట దెబ్బతినిందని తెలిపారు ఇప్పటికే అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పంట నష్టాన్ని అధికారికంగా గుర్తించి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే నష్టపోయిన పంటలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించాలని కోరారు రైతుల వినతిని శ్రద్ధగా విన్న డాక్టర్ పీవీ సత్యనారాయణ సానుకూలంగా స్పందించారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాలు శాస్త్రవేత్తల అభిప్రాయాలు పంటల వాస్తవ పరిస్థితులను సమగ్రంగా నమోదు చేసి ప్రత్యేక ంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన నివేదికను సిద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు రైతులకు శాస్త్రీయ సూచనలు అందిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు ఈ పర్యటనలో విస్తరణ సంచాలకులు డాక్టర్ జి రామచంద్రరావు సహాయ సంచాలకులు డాక్టర్ వి జయలక్ష్మి నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శారద జయలక్ష్మి ( ఏరువాక కేంద్రం కర్నూలు ,)కర్నూలు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ బనవాసి శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి ఆర్ ఏ ఆర్ ఎస్ నంద్యాల శాస్త్రవేత్త వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

**బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి హెచ్చరిక**

**బహుద్దూర్‌గూడ రైతులకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్**

**నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలింపు..**

**సంఘీభావం తెలిపిన షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు**

**రంగారెడ్డి :** శంషాబాద్ మండలం బహుద్దూర్‌గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. భూముల సేకరణ కోసం అధికారులు గ్రామానికి చేరుకోగా, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు, సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న బాధిత రైతులు, గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం ఆయనను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు రాజా వరప్రసాద్, రాంబల్ నాయక్, వంకాయల నారాయణ రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్ నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కార్తీక్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన తాను వెనక్కి తగ్గేది లేదన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. "అరెస్టులతో భయపడేది లేదు. రైతులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు. రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం" అని కార్తీక్ రెడ్డి అన్నారు. బహుద్దూర్ గూడ రైతులకు న్యాయమైన పరిహారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇవ్వకుండా బలవంతంగా భూములు సేకరించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..



## బండి, ఈటెల మధ్య సయోధ్య రంగంలోకి దిగిన అధిష్టానం

**హైదరబాద్:** తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం. దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది. అందులో భాగంగా ముందు పార్టీని దారిలో పెట్టాలని చూస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అడుగుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాలు, బలహీనతలపై స్టడీ చేస్తోంది. ఈ రిపోర్టుల్లో నేతల మధ్య కోఆర్డినేషన్ లేదని తేలింది. అసలు ఒకరిద్దరు నేతల మధ్య సఖ్యత లేదని, తారాస్థాయిలో విభేదాలు ఉన్నట్టు వెల్లడైంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన రిపోర్టులను పరిశీలించిన అనంతరం ముందుగా పార్టీ నేతలను దారిలోకి తీసుకురావాలని చూస్తోంది. ముఖ్యంగా ఈటల రాజేంద్ర, బండి సంజయ్ మధ్య ఉన్న విభేదాలు పార్టీకి చాలా ఇబ్బందిగా మారుతున్నాయని తెలుసుకుంది. ముందు వారిద్దరితోనే పార్టీ ప్రక్షాళన మొదలుపెట్టాలని చూస్తోంది. దీని కోసం పార్టీ దూతగా అభయ్ పాటిల్‌ను ఢిల్లీ నుంచి పంపించారు. అభయ్‌పాటిల్ వచ్చీరాగానే సంజయ్, ఈటలతో భేటీ రిపారు. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఈ సీక్రెట్ సమావేశం జరిగింది. ఇద్దరి నేతలు వారి వారి సమస్యలను ఆయన ముందు ఉంచారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఒకరంటే ఒకరికి పడటం లేదని తేలింది. ఒకరిపై ఒకరు సీరియస్ ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై అధిష్ఠానంతో మాట్లాడతాని ప్రస్తుతానికి కోఆర్డినేషన్‌తో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇరువురి నేతలకు అభయ్ హైకమాండ్ మాటగా చెప్పినట్టు తెలుస్తోంది. ఈ సమావేశం జరిగిన తర్వాత ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడామని అన్నారు.నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని వాటికి చెక్ చెప్పడానికే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. ఒక కుటుంబ పార్టీగా తాము మాట్లాడుకున్నామని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికే అంతా కలిసి కట్టుగా పని చేస్తామని తెలిపారు. తెలంగాణ మహిళా రిజర్వేషన్లు, సీట్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. తెలంగాణ జమిలీ ఎన్నికలే వస్తాయని లక్ష్మణ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈటల రాజేందర్, బండి సంజయ్ ఎంపీ లక్ష్మణ్ పక్కనే ఉన్నారు. అంతకంటే ముందు వారంతా ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్ :** పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్కు చెందిన స్పేస్-టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం అంతరిక్ష సాంకేతిక రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. అంతరిక్ష అన్వేషణలో భారత యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే ఘనత స్కైరూట్కు దక్కిందని ప్రశంసించారు. ఈ ఏడాది ఏప్రిల్లో శంషాబాద్లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్లో ఉన్న స్కైరూట్ ఏరోస్పేస్ మ్యాక్స్-క్యూ క్యాంపస్ను సందర్శించిన సందర్భంగా, మిషన్ ఆగమన్ ప్రయోగ కార్యక్రమానికి ముందు విక్రమ్-1 ఫ్లైట్ హార్డ్వేర్ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తు చేశారు. విక్రమ్-1 విజయవంతమైన టెస్ట్ ఫ్లైట్ తెలంగాణను ప్రపంచ స్థాయి ఏరోస్పేస్, స్పేస్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశలో మరో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ విజయం ద్వారా ఏరోస్పేస్ ఆవిష్కరణలు, అధునాతన తయారీ రంగం, తదుపరి తరం అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణ అనువైన గమ్యస్థానంగా మరింత బలపడిం దని ముఖ్యమంత్రి తెలిపారు. స్కైరూట్ వంటి సంస్థల విజయాలు రాష్ట్రంలో పెట్టుబడు లను ఆకర్షించడంతో పాటు యువతలో శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందించి, భావితర ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిస్తాయని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు

## నీట్ ర్యాంకర్లను అభినందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ :** నీట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల (ుఉూచిఖీఇమా) ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల విద్యార్థులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులు ఎంసీఆర్హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్రీడాకారిణి ప్రవల్లికను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** చైనాలోని ఒర్డోస్లో జరిగిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2026లో మహిళల 4400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకం సాధించిన గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని నరిమళ్ల ప్రవల్లికను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఉన్నతాధికారులతో కలిసి ప్రవల్లిక ఎంసీఆర్హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## హైడ్రాకు మద్దతుగా సంఘీభావ యాత్ర

**హైదరాబాద్ :** హైడ్రాకు మద్దతుగా... నగరంలోని పలు కాలనీలు, బస్తీ వాసులు హైదరాబాద్ భారీ ర్యాలీ నిర్వహించారు.ఎన్టీఆర్ గార్డెన్స్ నుంచి సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమరవీరుల దీపం వరకు ర్యాలీ కొనసాగింది.జై రేవంత్ రెడ్డి, జై రంగనాథ్ అంటూ నినాదాలు చేశారు. బోడుప్పల్అనఘారి కాలనీ, మేడిపల్లి టెలిఫోన్ కాలనీ సంక్షేమ సంఘం, వట్టినాగుల పల్లి, జయలక్ష్మి కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ హైడ్రా మద్దతుగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కాలనీ వాసులు కోరారు.రెండు సంవత్సరాల్లో లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కబ్జాదారుల చేరనుండి హైడ్రా కాపాడిందని వారు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో హైడ్రా పాత్ర కీలకమని..గ్రేటర్ హైదరాబాదులో కాలుష్యాన్ని తగ్గించడానికి చెరువుల పునరుద్ధరణ కొనసాగాలని.. హైడ్రాను మరింత పటిష్టం చేసి శాశ్వతంగా కొనసాగి చాలని వారు డిమాండ్ చేశారు.

## సీపీ కనెక్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ

**సిద్దిపేట :** పోలీస్ సిబ్బందిలో ఉత్తమ సేవలను గుర్తించే సంస్కృతిని పెంపొందించడానికి మరియు వారి మనోధైర్యాన్ని పెంచడానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, సీపీ కనెక్ట్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజానికి సేవ చేస్తూ, ప్రాణాలను కాపాడుతూ తమ విధుల్లో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని వ్యక్తిగతంగా అభినందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.నేరాల గుర్తింపు, ప్రాణాలను రక్షించడం, కమ్యూనిటీ పోలీసింగ్ మరియు ప్రజల భద్రతను నిర్ధారించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి సీపీ వ్యక్తిగతంగా ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ప్రతి నెలలోని ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సిబ్బందికి తమ విధుల పట్ల మరింత బాధ్యతాయుతమైన భావం, ఉత్సాహం కలగడమే కాకుండా, ఇతరులకు కూడా ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది.ఈ చొరవలో భాగంగా, జూలై 18 శనివారం నాడు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో సీపీ రష్మి పెరుమాళ్ విధుల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 10 మంది పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు మరియు ప్రత్యేక గిఫ్ట్ కిట్‌లను అందజేశారు.

# ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి**

**ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**



**నిజామాబాద్ :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.వర్షాకాలంలోనూ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించిన ఎమ్మెల్యే, మిషన్ భగీరథ పైప్‌లైన్‌లలో లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యలు ఎక్కడా లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులు అవసరమైన చోట వెంటనే పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు.నీటి వృథాను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే భూగర్భ జలమట్టం పెరిగేలా నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.తాగునీటి సరఫరాలో సమయపాలన పాటించాలని, ప్రతి గ్రామానికి నిర్ణీత సమయానికి నీటిని అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతపై నిరంతరం క్వాలిటీ చెకింగ్ నిర్వహించాలని, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకులను గుర్తించి తగిన మరమ్మత్తులు చేయాలని సూచించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న వాటర్ ట్యాంకులను వెంటనే డిస్మెంటల్ చేసి ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా చూడాలని అన్నారు.ప్రజల నుంచి తాగునీటి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులకు ఎలాంటి పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే తాగునీటి సరఫరాలో అలసత్వం, నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ (మిషన్ భగీరథ) ఈఈలు కే. రాకేష్, నరేష్ బాబు, డీఈఈలు నవీన్ రెడ్డి, కౌశిక్, వెంకటేశ్వర్ గౌడ్, ఏడు మండలాల ఏఈఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది:

**ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**

**ఇందల్వాయి అభివృద్ధికి రూ.23 లక్షల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**

**సామాజిక సంఘాలు, దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరు**



**నిజామాబాద్ :** గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధుల కింద రూ.23 లక్షల విలువైన ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్, లోకాని గంగామణి- గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందల్వాయి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మరిన్ని అర్హులకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్‌డీఎఫ్ నిధుల కింద ముదిరాజ్ సంఘం అభివృద్ధికి రూ.5 లక్షలు, కుమ్మరి సంఘానికి రూ.5 లక్షలు, ఇందల్వాయి శ్రీ రామాలయం ప్రాంగణంలో కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, దేవాలయాలు, సామాజిక భవనాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ముదిరాజ్, కుమ్మరి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును మెరుగుపర్చుకోవాలి

**శిక్షల శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీసు అధికారులతో శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్టు విధుల నిర్వహణ, కేసుల పురోగతి,శిక్షల శాతం పెంపు, సాంకేతిక సమస్యలు, సాక్షుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,కోర్టు విధులకు సంబంధించిన ప్రతి పనిని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.విధుల నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రతి అధికారి తన పనితీరును మరింత మెరుగుపర్చుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. సమన్లు,బెయిలు మంజూరు కాని అరెస్టు వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర వారెంట్ల అమలు,కోర్టుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాక్షులను కోర్టుకు సకాలంలో హాజరుపరిచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాక్షులకు కోర్టు ప్రక్రియపై ముందస్తు అవగాహన కల్పించి, వారు ధైర్యంగా, స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.విచారణ సమయంలో అనవసర గందరగోళానికి గురికాకుండా వారికి ధైర్యం చెప్పి,న్యాయ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి కేసులో శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమయపాలన, నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన కోర్టు నిర్వహణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని సీపీ పేర్కొన్నారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.విధి నిర్వహణలో విశేష కృషి చేసి అనంతరం బదిలీపై వెళ్లిన అధికారుల దర్యాప్తు చేసిన కేసుల్లో తర్వాత శిక్షలు విధించబడినా, సంబంధిత అధికారుల సిఫారసు మేరకు వారికి కూడా గుర్తింపు,ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శిక్షల శాతాన్ని పెంచడం, ప్రతి కేసును సకాలంలో పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు,ఎస్ఐ వినీత,కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## టీ-హబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది: కేటీఆర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ సరూర్ నగర్ వేదికగా జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ నమోదైన కీలక అంతరిక్ష విజయాన్ని పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత రికార్డు సృష్టించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ మరెక్కడో కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'టీ-హబ్' వేదికగానే పురుడు పోసుకుందని గర్వంగా ప్రకటించారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయిన తరుణంలో... దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఘనత స్కైరూట్ కంపెనీకే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. మన హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా స్టార్టప్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన ఒక సంస్థ, ఇవాళ ప్రపంచ స్థాయిలో దేశం గర్వించేలా ఎదగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసిందని కేటీఆర్ తెలిపారు. ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించిన స్కైరూట్ టీమ్‌కు సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులంతా చప్పట్లతో ఘనంగా అభినందనలు తెలపాలని అన్నారు.మరోవైపు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సహకారంతో ప్రైవేట్ రంగానికి చెందిన తొలి దేశీయ రాకెట్ ప్రయోగం సక్సెస్ కావడంతో... అటు ఇస్రో సైంటిస్టులతో పాటు ఇటు స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

**మోదీ దార్శనికతకు, భారతీయ ప్రతిభకు ప్రతీక:**

**విక్రమ్-1 రాకెట్ విజయంపై పవన్ కళ్యాణ్**

భారత అంతరిక్ష పరిశోధన రంగంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ.. దేశంలోనే తొలిసారిగా ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థ 'స్కైరూట్' రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ చరిత్రాత్మక ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన శాస్త్రవేత్తలకు, స్టార్టప్ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతికత, సరికొత్త ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రయోగం ఒక చక్కటి నిదర్శనమని పవన్ కళ్యాణ్ కొనియాడారు. ఈ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన దార్శనికతకు, ఆయన అందిస్తున్న ప్రోత్సాహానికి దక్కిన ప్రతిఫలమని అభిప్రాయపడ్డారు.స్పేస్ రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించడం ద్వారా దేశంలో సరికొత్త స్టార్టప్‌ల అభివృద్ధికి, యువతలో వ్యవస్థాపక స్ఫూర్తిని రగిలించడానికి కొత్త అవకాశాలు వచ్చాయన్నారు. పట్టుదల, వినూత్న ఆలోచనలు ఉంటే ప్రైవేట్ రంగంలోనూ అద్భుతాలు సృష్టించవచ్చని ఈ ప్రయోగం నిరూపించిందని, ఇది ప్రతి యువ భారతీయుడికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రయోగాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పాత్రను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని అందిస్తూ యువతను ప్రోత్సహించడంలో ఇస్రో ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ అద్భుత రాకెట్‌ను తయారు చేసిన 'స్కైరూట్ ఏరోస్పేస్' బృందంతో పాటు ఇస్రో, ఇన్-స్పేస్ సంస్థల శాస్త్రవేత్తలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయగాథ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, అంతరిక్ష రంగంలో భారతదేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటిన నైనిష ఫౌండేషన్ సభ్యులు

**అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం..**

**భద్రాద్రి కొత్తగూడెం :** మణుగూరు మండలం రామానుజవరం గ్రామం అయోధ్య నగర్ కాలనీకి చెందిన కట్ట చిరంజీవి తీవ్ర అనారోగ్యంతో భద్రాచలంలోని సూర్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉండటాన్ని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆయనకు రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం సంస్థ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నైనిష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్టులు పోదిల వీరబాబు, మిట్టపల్లి గోపి, అడ్వకేట్ ఈర్ల రాము, సాధిని సీతయ్య, బాణాల కృష్ణ, బానోతు రమేష్, కంపేర్ల నాగేశ్వరరావు, కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీకి ఘన సన్మానం

**ఆసిఫాబాద్ :** కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖకు నూతనంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన జాదవ్ అంబాజీని టీఎస్‌టి బ్ల్యూటీయూ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. నూతన బాధ్యతల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన సమర్థవంతమైన నాయకత్వం అందిస్తారని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జాదవ్ అంబాజీ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు శాఖ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్కా ఉద్దవ్, జి సి డి ఓ కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడా అధికారి మడావి శేఖు, ఏ టి డి ఓలు చిరంజీవి, భాస్కర్, టీఎస్‌టి బ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నైతం కృష్ణ రావ్, సంఘం అధ్యక్షులు కొట్నాక్ యాదవరావ్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్, ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడెం రవీందర్, కూడ్మేత అనంత్, వెడ్మ యశ్వంత్ రావ్, మడావి పోచాని, షెడ్మాకీ వెంకటేష్, బండ మీనారెడ్డి, చాకిలం మధు, చంద్రశేఖర్ పవార్ లింబారావ్, కూడ్మేత జంగు, నందారాం, మడావి లచ్చు తో పాటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీనగర్ సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**తాండూర్ :** తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి ఇక మట్టి రోడ్ల కష్టాలకు చెక్ పడనుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి నాయకత్వంలో, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మాదారం ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యుడు జంబోజుల ప్రవీణ్, మాజీ మండల యువజన అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్, దేగ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శ్రీనివాస్, గాంధీనగర్ కాలనీవాసులు సత్యనారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం

**వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ :** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో 67వ బూత్‌కు చెందిన బీఎల్ఓ సమక్షంలో ఎస్ఐఆర్ ఫారంలో వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం వాటిని డిజిటల్ విధానంలో ధ్రువీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఓటరు జాబితా తప్పులులేకుండా రూపొందించేందుకు సహకరించాలని మేయర్ కోరారు. కార్యక్రమంలో బీఎల్ఓతో పాటు జీపీఓ పరశు రాములు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజినెస్

### క్యూ1లో బ్యాంకింగ్ అదరహో




**న్యూఢిల్లీ/ముంబై :** దేశీయ బ్యాంకులు ఆకర్షణీయ లాభాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను శనివారం జోరును ప్రదర్శించాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాండలోన్ నికర లాభం రూ.19,060 కోట్లుగా ఉన్నది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.18,155 కోట్ల నికర లాభాన్ని అందుకున్నది. అయితే మొత్తం ఆదాయం మాత్రం గతంతో పోల్చితే ఈసారి రూ.99,200 కోట్ల నుంచి రూ.92,184 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ వడ్డీ ఆదాయం రూ.77.470 కోట్ల నుంచి రూ.79,363 కోట్లకు పెరిగింది.

### రిలయన్స్ అడాగ్‌లో సీబీఐ సోదాలు




**న్యూఢిల్లీ :** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ అడాగ్ సంస్థల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ శనివారం విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించింది. రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎఫ్ఎల్), రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్)లపై నమోదైన కేసుల విచారణలో భాగంగా ఢిల్లీ, ముంబైలోని 15చోట్ల ఈ తనిఖీలు జరిగాయని సీబీఐ అధికారులు తెలిపారు. మొత్తం ఆర్ అడాగ్‌కు చెందిన 23 అనుబంధ సంస్థల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగినట్టు ఓ ప్రకటనలో సీబీఐ స్పష్టం చేసింది. బ్యాంకుల నుంచి ఆర్‌సీఎఫ్ఎల్, ఆర్‌హెచ్ఎఫ్ఎల్ సమీకరించిన నిధులను ఈ కంపెనీల ద్వారా పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి.

# అంతరిక్షమే హద్దురా..!

### స్పేస్ మిషన్లలో భారతీయ కార్పొరేట్లకు హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ బాటలు

### విక్రమ్-1 రాకెట్ ప్రయోగం విజయంతో పెరుగనున్న పెట్టుబడులు, వ్యాపారావకాశాలు

న్యూఢిల్లీ, జూలై 18: ప్రపంచంలో కొన్ని ప్రైవేట్ కంపెనీలకే సాధ్యమైన ఘనతను హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించింది. ప్రైవేట్‌గా నిర్మించిన భారతీయ తొలి రాకెట్ విక్రమ్-1ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇప్పుడు ఇండస్ట్రీలో స్కైరూట్ పేరు మార్మోగుతున్నది. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని ఇస్రోకు చెందిన సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి ఎగిసిన విక్రమ్-1 సక్సెస్‌ఫుల్‌గా కక్ష్యలోకి ప్రవేశించింది. దీంతో ఇన్నాళ్లూ జాతీయ స్పేస్ ఏజెన్సీలు, అతికొద్ది ప్రైవేట్ కంపెనీల ఆధిపత్యం కలిగిన అంతరిక్ష రంగంలో స్కైరూట్.. ఓ స్టార్టప్ విప్లవాన్ని సృష్టించినైట్టెంది.

**అవకాశాలు విశ్వవ్యాప్తం..**

గత కొన్నేండ్లుగా అభివృద్ధి, పరీక్షలు, నిధుల సమీకరణలో మునిగిన స్కైరూట్‌కు.. విక్రమ్-1 విజయంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రవేశానికి తలుపులు తెరుచుకున్నాయి. అటు వృద్ధి, ఇటు పోటీకి పుష్కలంగా వీలున్న గ్లోబల్ మార్కెట్‌లో గెలుపుదే ఆధిపత్యం మరి. ఈ క్రమంలోనే జర్మనీ, జపాన్, మిడిల్ ఈస్ట్ లేదా ఆగ్నేయాసియా దేశాల్లోని కస్టమర్లకు ఇక స్కైరూట్ కంపెనీయే హాట్ ఫేవరేట్ అన్న అంచనాలు ఇప్పుడు గట్టిగానే వినిపిస్తున్నాయి. దేశీయంగా కూడా బడా కార్పొరేట్లు.. అంతరిక్ష ప్రయోగాలపై ఎప్పట్నుంచో ఆసక్తి కనబరుస్తున్నారు. అనేక స్టార్టప్‌లలో పెట్టుబడులే ఇందుకు నిదర్శనం. నిజానికి దశాబ్దకాలం క్రితం ఓ శాటిలైట్‌ను ప్రయోగించాలంటే ప్రభుత్వాలు, భారీ సంస్థల సహకారం ఉండాల్సిందే. అయితే ఇప్పుడు సీన్ మారిపోయింది. శాటిలైట్ల పరిమాణం, విలువ రెండూ తగ్గాయి మరి. దీంతో ఇటీవలికాలంలో కక్ష్యలోకి వెళ్లే పేలోడ్స్ సంఖ్య పెరిగిపోయింది. గత ఏడాదే 329 ఆర్బిటల్ లాంచ్‌లు, 4,587 పేలోడ్స్ లాంచ్‌లు జరిగాయి. ఇందులో వాణిజ్య పేలోడ్స్ ఎక్కువగా ఉండగా, స్పేస్‌ఎక్స్ ద్వారానే సగానికిపైగా ప్రయోగాలు జరుగడం విశేషం. ఈ క్రమంలో విక్రమ్-1 విజయంతో ప్రైవేట్ రంగం నుంచి మరిన్ని ప్రయోగాలకు డిమాండ్ రావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**భారత్‌లో వ్యయం తక్కువ**

భారతీయ స్పేస్ స్టార్టప్‌లపట్ల అంతర్జాతీయ మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. పశ్చిమ దేశాలతో పోల్చితే భారత్‌లో అధునాతన ఏరోస్పేస్ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతోనే తయారవుతుండటమే ఇందుకు కారణం. అలాగే ఈ రంగంలో అధికంగా ఉన్న యువ ప్రతిభావంతులు, వారిలోగల నైపుణ్యం కూడా కలిసొస్తున్నది. విక్రమ్-1 విజయంలో పాల్గొన్నవారి సగటు వయసు 28 ఏండ్లేనని స్కైరూట్ తాజాగా చెప్పడం కూడా ఇందుకు నిదర్శనం. ఇక



ప్రైవేట్ పెట్టుబడులకు స్కైరూట్ కొత్త ఉత్సాహాన్నిచ్చింది. మొత్తానికి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విక్రమ్-1 విజయం.. కార్పొరేట్లలో స్టార్టప్‌లపైనున్న నమ్మకాన్నీ అమాంతం పెంచేయగలదన్న అభిప్రాయాలూ వస్తున్నాయి. ఇదిలావుంటే కంపెనీ సక్సెస్ రేటే కీలకమని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

కక్ష్యలోకి వెళ్లడమేగాక, నిర్దేశిత లక్ష్యాన్ని సురక్షితంగా చేరుకోవడమే ప్రధానం అంటున్నారు. అప్పుడే పెట్టుబడులు, వ్యాపారాభివృద్ధికి వీలుంటుందని చెప్తున్నారు. విక్రమ్-1 విజయం.. స్కైరూట్‌పై విశ్వాసాన్ని పెంచగలదని.. ఇన్సూరర్లు, శాటిలైట్ ఆపరేటర్లు, ప్రభుత్వ కస్టమర్లకు ఇదే కావాలని గుర్తుచేస్తున్నారు. ఏదిఏమైనా స్కైరూట్ సక్సెస్‌తో.. భారతీయ స్పేస్ ఎకానమీ వృద్ధిపథంలో వెళ్లేందుకు మార్గం సుగమమైందనే చెప్పవచ్చు. రాబోయే రోజుల్లో పెరిగే పెట్టుబడులు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలకూ ఊతమివ్వగలవు. అయితే ప్రభుత్వాలు ఈ మేరకు ప్రోత్సహిస్తేనే ఆశించిన ఫలితాలుంటాయని ఎక్స్‌పర్ట్స్ గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం అనేక రంగాల్లో అంతరిక్ష ప్రయోగాలకు ఆవశ్యకత ఏర్పడిందని.. రక్షణ, వాతావరణ, ఇంటర్నెట్‌లకు స్పేస్ కార్యకలాపాలే దన్నుగా నిలుస్తాయని చెప్తున్నారు మరి.

**వృద్ధిపథంలో స్పేస్ ఎకానమీ**

వేగంగా విస్తరిస్తున్న భారతీయ ప్రైవేట్ స్పేస్ ఎకోసిస్టమ్
ప్రస్తుతం స్పేస్ ఎకానమీ విలువ రూ.80,892 కోట్లు
గత 12 ఏండ్లలో 400కు పైగా పెరిగిన స్పేస్ స్టార్టప్‌లు
2030నాటికి రూ.3.85-4.33 లక్షల కోట్లుగా అంచనా
2040కల్లా రూ.10 లక్షల కోట్లకు చేరాలన్నదే లక్ష్యం

# నేడే ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్

48 జట్లతో మొదలై.. 38 రోజులుగా యావత్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన 103 హోరాహోరీ పోరాటాల తర్వాత సాకర్ ప్రపంచకప్ కథ్లైక్లైమాక్స్‌కు చేరింది. క్రీడా జగత్తులోనే అత్యుత్తమైన ఫుట్‌బాల్ సింహాసనాన్ని అధిరోహించే అత్యున్నత దేశం ఏదో తేల్చే మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. ఒకవైపు మైదానంలో నిప్పులు చెరిగే అర్జెంటీనా ఆవేశం.. మరోవైపు ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసే స్పెయిన్ వ్యూహాత్మక ఆటకు మధ్య న్యూజెర్సీ గడ్డపై అభిమానులకు అల్టిమేట్ కిక్ ఇచ్చే 'ఫైనల్ వార్' జరగనుంది. 39 ఏండ్ల వయసులో మరోసారి విశ్వవిజేతగా నిలవాలని కసిగా ఉన్న లియోనెల్ మెస్సీ ఆఖరి ప్రయత్నం.. బాల్యంలో అతడి చేతుల్లోనే ఒదిగిపోయి నేడు అదే దిగ్గజానికే సవాల్ విసురుతున్న స్పెయిన్ నయా సంచలనం లామిన్ యమాల్ ప్రతిఘటన.. ఈ ఫైనల్ పోరులో ప్రధాన ఆకర్షణగా మారాయి. మైదానం వెలుపల గురుశిష్యులైన ఇరు జట్ల కోచ్‌ల వ్యూహ ప్రతివ్యూహాల నడుమ జరగబోయే ఈ సాకర్ కురుక్షేత్రంలో గెలిచి.. ప్రపంచ కిరీటాన్ని కైవసం చేసుకునే అజేయ శక్తి ఏదో మరికొద్ది గంటల్లో తేలనుంది! న్యూయార్క్: సాకర్ ప్రపంచంలోనే అత్యున్నత సమరానికి వేళయింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా జరగబోయే ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ కింగ్ స్పెయిన్‌తో తలపడనుంది. మెస్సీ మ్యాజిక్‌తో వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడాలని అర్జెంటీనా పట్టుదలగా ఉంటే, 2010 తర్వాత తొలిసారి ఫైనల్ చేరిన స్పెయిన్ ఎలాగైనా విశ్వవిజేతగా నిలవాలని ఆశిస్తోంది.

**మెస్సీ జోరు.. అర్జెంటీనా అద్భుతాలు**

డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా జట్టులో 2022 టైటిల్ గెలిచిన 17 మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే ఈ టోర్నీలో అర్జెంటీనా ప్రయాణం అంత సులువుగా సాగలేదు. గ్రూప్ దశను అలవోకగా దాటినప్పటికీ నాకౌట్‌లో ప్రతీ మ్యాచ్‌లో కఠిన సవాల్‌ను ఎదుర్కొంది. అరంగేట్రం జట్టు కాబో వెర్డెపై ఎక్స్‌ట్రా టైమ్‌లో నెగ్గిన మెస్సీసేన ఈజిప్ట్, స్విట్జర్లాండ్, ఇంగ్లండ్‌పై కష్టపడి గెలిచి ఫైనల్ చేరింది. అయితే తీవ్ర ఒత్తిడిలో, ఓటమి అంచున నిలిచిన సమయాల్లో ఏమాత్రం వెనక్కుతగ్గకపోవడం.. ఆఖరి క్షణాల్లో వరుస గోల్స్ చేయడం అర్జెంటీనా అతిపెద్ద బలంగా మారింది. 39 ఏండ్ల వయసులోనూ మెస్సీ తన అద్భుతమైన గోల్స్, అసిస్ట్‌లతో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. టోర్నీలో ఇప్పటికే



హ్యాట్రిక్ సహా 8 గోల్స్ కొట్టి కప్పుతో పాటు గోల్డెన్ బూట్ రేసులోనూ ముందున్నాడు. తన చివరి ప్రపంచకప్ మ్యాచ్‌ను ఒక అద్భుత విజయంతో ముగించాలని అతను పట్టుదలతో ఉన్నాడు. ఆఖరాటలో మెస్సీపై అర్జెంటీనా భారీ అంచనాలు పెట్టుకుంది. అతనికితోడు సెమీస్‌లో అద్భుత గోల్స్ కొట్టిన ఎంజో ఫెర్నాండెజ్, లూటరో మార్టినెజ్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం.

**అజేయ శక్తి స్పెయిన్**

స్పెయిన్ ప్రస్తుతం ఓటమెరుగని పవర్‌హౌస్‌లా దూసుకెళ్తోంది. వరుసగా 37 మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన స్పెయిన్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2010 తర్వాత రెండో ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా, గతంలో 38 మ్యాచ్‌లతో ఇటలీ (2018-2021) నెలకొల్పిన అంతర్జాతీయ అజేయ రికార్డును బద్దలు కొడుతుంది. గ్రూప్ దశలో కాబో వెర్డెతో తొలి పోరును డ్రా చేసుకున్న తర్వాత రోడ్రి కెప్టెన్సీలోని స్పెయిన్ అసాధారణ ఆటతీరును చూపెడుతూ వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకుంది. సెమీఫైనల్లో ఫ్రాన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన రోడ్రిసేన ఒత్తిడిని చిరునవ్వుతో ఎదుర్కొంటూ ఫేవరెట్‌గా నిలిచింది. ఫ్యూయెంటె మార్గదర్శకత్వంలో ఆడుతున్న ఈ జట్టు బంతిని తమ ఆధీనంలో ఉంచుకుంటూ ప్రత్యర్థులకు కోలుకునే అవకాశం ఇవ్వడం లేదు. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఒక్క గోల్ కూడా ఇవ్వలేదంటే ఆ జట్టు డిఫెన్స్ ఎంత బలంగా ఉందో చెప్పొచ్చు. దాంతో అర్జెంటీనా ఫార్వర్డ్స్‌కు స్పెయిన్ డిఫెండర్లకు మధ్య రసవత్తర పోరు అభిమానులను అలరించడం పక్కా అనొచ్చు.

**చరిత్ర ఏం చెబుతున్నది?**

ప్రపంచకప్‌లో ఇరు జట్లు 1966లో ఒకేసారి తలపడగా.. అర్జెంటీనా 2-1తో గెలిచింది. అయితే మొత్తంగా ఆడిన 13 ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో స్పెయిన్ 6, అర్జెంటీనా 5 మ్యాచ్‌ల్లో గెలిచాయి, రెండు డ్రా అయ్యాయి. 2018లో జరిగిన చివరి పోరులో స్పెయిన్ 6-1తో అర్జెంటీనాను చిత్తు చేసింది.

**మ్యాచ్ మధ్యలో మస్తు వినోదం..**

ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి గంటన్నర ముందు వరల్డ్ స్టార్లతో కూడిన క్లోజింగ్ సెర్మనీ జరగనుంది. ప్రముఖ రాప్ స్టార్ పోస్ట్ మలోన్, రాబీ విలియమ్స్, ప్రముఖ స్ట్రీమర్ ఐషోస్పీడ అభిమానులను ఉర్రూతలూగించనున్నారు. ఫైనల్ చరిత్రలోనే తొలిసారిగా హాఫ్-టైమ్ షోను ప్రవేశపెడుతున్నారు. మ్యాచ్ విరామ సమయంలో ఫుట్‌బాల్, సంగీతం కలబోతగా సాగే ప్రదర్శనలో పాప్ సింగర్స్ జస్టిన్ బీబర్, మడోన్నా, షకీరాతో పాటు సౌత్ కొరియా మ్యూజిక్ సెన్సేషన్ బీటీఎస్ స్టేజ్‌పై సందడి చేయనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫిఫా ప్రెసిడెంట్ ఇన్‌ఫాంటినోతో కలిసి విజేతకు ట్రోఫీని అందజేస్తారు.

**ప్రత్యేక బంతి 'ట్రియోండా ఫైనల్'**

ఫైనల్ పోరు కోసం అడిడాస్ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన 'ట్రియోండా ఫైనల్' బంతిని ఉపయోగిస్తారు. బంగారం, నలుపు, తెలుపు రంగుల కలయికతో ఆకర్షణీయమైన డిజైన్‌తో రూపొందించిన ఈ బంతి, ఈ టోర్నీ జరిగిన 16 ఆతిథ్య నగరాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది.

**లా మాసియా వారసులు.. గురుశిష్యుల సవాల్**

ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి బార్సిలోనాకు చెందిన 'లా మాసియా' అకాడమీ పుత్రులైన లియోనెల్ మెస్సీ, యువ సంచలనం లామిన్ యమాల్‌పైనే ఉంది. ఒకప్పుడు మెస్సీ బార్సిలోనాలో ఆడుతున్న రోజుల్లో పసిపాపగా ఉన్న యమాల్‌ను స్నానం చేయిస్తున్న ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఇప్పుడు అదే యమాల్ తన ఆరాధ్య దైవమైన మెస్సీని వరల్డ్ కప్ ఫైనల్లో ఢీకొంటున్నాడు. మరోవైపు అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కలోని.. ప్రస్తుత స్పెయిన్ కోచ్ లూయిస్ డి లా ఫ్యూయెంటె దగ్గరే విద్యార్థిగా శిక్షణ పొందాడు. ఇప్పుడు ఆ గురువు, శిష్యుడే ప్రపంచకప్ ట్రోఫీ కోసం వ్యూహాలు ప్రతివ్యూహాలతో తలపడనున్నారు.

ఫైనల్ మ్యాచ్‌ను న్యూజెర్సీవాతావరణం, మెట్‌లైఫ్ స్టేడియం పిచ్ పరిస్థితులు కూడా శాసించే అవకాశం ఉంది. ఇక్కడి పిచ్ నాణ్యత బంతిని ఆధీనంలో ఉంచుకుని ఆడే స్పెయిన్ శైలికి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంది. ఇది అర్జెంటీనాకు కలిసిరావచ్చు. ఆదివారం 30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో కూడిన వేడి, ఉక్కపోత ఉండనుంది. కెనడా అడవుల మంటల వల్ల ఏర్పడిన ప్రమాదకరమైన పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేయడం 80 వేల మందికి పైగా వచ్చే అభిమానులతో పాటు ఆటగాళ్లలోనూ ఆందోళన కలిగిస్తోంది.

## స్పోర్ట్స్

### భారత పతాకధారులుగా మీరాబాయి, లవ్లీనా



న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభవేడుకల్లో భారత పతాకధారులుగా వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ వ్యవహరిస్తారని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) శనివారం ప్రకటించింది. గ్లాస్గో వేదికగా ఈనెల 23న జరిగే ప్రారంభోత్సవంలో భారత బృందాన్ని ఒలింపిక్ పతక విజేతలైన చాను, లవ్లీనా ముందుండి నడిపిస్తారని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపింది. క్రీడల్లో పాల్గొనే భారత జట్టు మొత్తానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేసింది.

### ఫైనల్లో సింధు



టోక్యో: భారత స్టార్ షట్లర్‌పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో టోక్యో ఒలింపిక్స్ చాంపియన్, చైనా క్రీడాకారిణి చెన్ యూఫీ గాయం కారణంగా మ్యాచ్ మధ్యలోనే తప్పుకోవడంతో ఆమెకు ఫైనల్ బెర్త్ దక్కింది. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి సింధు 21-19, 15-10తో ఆధిక్యంలో ఉంది. రెండో గేమ్‌లో చైనా ప్లేయర్ కాలి కండరాల గాయంతో బాధపడుతూ కోర్టును వీడాల్సి వచ్చింది. ఆదివారం జరిగే తుదిపోరులో జపాన్ స్టార్ షట్లర్ అకానె యమగూచితో సింధు తలపడనుంది.



## 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు..
# ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రోళ్లు

కేంద్రం 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. 2024 సంవత్సరానికిగాను కేంద్రం ఈ పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ తెలుగు సినిమాగా 'కమిటీ కుర్రోళ్లు' నిలిచింది. ఉత్తమ తమిళ సినిమాగా 'రాయన్' నిలువగా.. ఉత్తమ మలయాళ చిత్రం- ఫెమినిస్ట్ ఫాతిమా, ఉత్తమ హిందీ చిత్రం శ్రీకాంత్. ఉత్తమ కన్నడ చిత్రం మిథ్య అవార్డులు గెలుచుకున్నాయి.
తెలుగు సినిమాలకు 9 జాతీయ అవార్డులు దక్కాయి.
తెలుగు సినిమాలు గెలుచుకున్న అవార్డులు..
ఉత్తమ తెలుగు చిత్రం-'కమిటీ కుర్రోళ్లు'
బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్-పీ. రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ సంగీత దర్శకుడు- జీవీ ప్రకాశ్ కుమార్ (అమరన్) ,
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్స్ దీపాలి నూర్, శీతల్ శర్మ (పుష్ప 2),
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్- సుకుమార్ (పుష్ప 2),
ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్-జతిన్ జానీ చౌద (కల్కి),
ఉత్తమ స్క్రీన్ ప్లే, డైలాగ్ రైటర్ -- వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్),
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్- పోతుల అరుణ్ దేవ్ (35 మార్కులు చిన్న కథ కాదు)
ఉత్తమ బాలల చిత్రం- (35 చిన్న కథ కాదు)

# పెద్ది తర్వాత కొత్త సినిమాకు జాన్వీకపూర్ గ్రీన్ సిగ్నల్.. !



దేవర సినిమాతో టాలీవుడ్‌కు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఈ చిత్రం జాన్వీకపూర్ కు ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. రీసెంట్‌గా రాంచరణ్‌తో కలిసి నటించిన పెద్ది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ మూవీ కూడా జాన్వీకపూర్‌కు అంతగా కలిసి రాలేదు. పెద్దిలో జాన్వీకపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భవిష్యత్‌లో ఇలాంటి పాత్రలు చేయొద్దంటూ పలువురు నెటిజన్లు జాన్వీకపూర్‌కు సూచించారు. అయితే జాన్వీకపూర్ నెక్ట్స్ ఎలాంటి ప్రాజెక్టు చేయబోతుందా..? అని ఆసక్తిగా చర్చించుకుంటున్నఅభిమానులు, మూవీ లవర్స్ కోసం క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. గ్యుస్త్రత్ర్శీఖుత్ ఫేం ఉమేశ్ బిస్ట్ డైరెక్టర్‌తో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది జాన్వీకపూర్. బాలాజీ మోషన్ పిక్చర్స్, సిఖ్య ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఏక్తాకపూర్, గునీత్ మోంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వచ్చే అక్టోబర్-నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. వెబ్ షోలను డైరెక్ట్ చేశాడు. మరి ఉమేశ్ బిస్ట్ జాన్వీకపూర్ కోసం ఎలాంటి పాత్రను డిజైన్ చేశాడు. ఈ సినిమాతో అయినా జాన్వీకపూర్‌కు బ్రేక్ వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.



## రాంచరణ్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్..
## సుకుమార్ 'ఆర్‌సీ 17' లాంచింగ్ టైం ఫిక్స్..!

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఈ గ్లోబల్ స్టార్ సుకుమార్‌తో చేసిన రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17 సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.వీశీజఱవం ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు. మరి దీనిపై రాంచరణ్-సుకుమార్ టీం నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

## కెమికల్ కాదది విషం.. భయపెట్టేలా ట్రైలర్



ఒకప్పటితో పోలిస్తే మనం తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి ప్రతిదీ కల్తీ అయిపోయింది. కాదు కాదు కొందరు వ్యాపారాలు చేసేస్తున్నారు. దీని వల్ల యువతరం, చిన్న పిల్లలు.. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. ఈ సంగతులన్నీ జనాలకు తెలుసు. రోజూ పేపర్, టీవీ, సోషల్ మీడియాలో చూస్తూనే ఉంటారు. అలాంటి కాన్సెప్ట్‌తో తీసిన సినిమా 'ద ఇండియా స్టోరీ'. కాజల్ అగర్వాల్, శ్రేయస్ తల్పడే ప్రధాన పాత్రలు పోషించారు. వచ్చే శు క్రవారం(జూలై 24) మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. దేశ సరిహద్దుల్లో సైనికుడిగా పనిచేసిన ఓ వ్యక్తి ఏడేళ్ల కూతురు క్యాన్సర్‌తో చనిపోతుంది. అయితే తన కుమార్తెని అన్యాయంగా చంపేశారని చెప్పి సదరు తండ్రి.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాడు. ఓ లాయర్‌తో కలిసి క్రిమి సంహారకాలు తయారు చేసే కంపెనీలు, కల్తీ చేసే సంస్థలపై పోరాటానికి దిగుతాడు. ఈ ప్రయాణంలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఓ మహిళా లాయర్‌తో కలిసి ఏం చేశాడు? రైతులు వీళ్లిద్దరిపై ఎందుకు తిరగబడ్డారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే బాగానే ఉంది. ఇందులో చూపించినవన్నీ చేదు నిజాలే. జనాలకు కూడా ఇలాంటి కల్తీ, క్రిమి సంహారక మందుల గురించి తెలుసు. అయినా సరే వేరే ఆప్షన్ లేకపోవడంతో ఇవి తింటున్న పరిస్థితి. ఇవి కాకుండా మూవీలో ఇంకేం చూపిస్తారో చూడాలి? ఈ మూవీ హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ రిలీజ్ కానుంది. ప్రస్తుతానికైతే ఈ చిత్రంపై ఏ మాత్రం బజ్ లేదు.



# పొలిమేర 3లో యాక్షన్ కింగ్ అర్జున్?




టాలీవుడ్‌లో సూపర్ క్రేజ్ సంపాదించిన పాపులర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది మా ఊరి పొలిమేర. సత్యం రాజేశ్ కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటించిన ఫస్ట్ పార్ట్ కోవిడ్ టైంలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఎంట్రీ ఇచ్చి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత సీక్వెల్ మా ఊరి పొలిమేర 2 థియేటర్లలో విడుదలైన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్రాంఛైజీలో మూడో పార్టు పొలిమేర 3 కూడా అధికారికంగా ప్రకటించారని తెలిసిందే. పొలిమేర 3కు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇందులో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్షన్ కింగ్ అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే అర్జున్‌ను డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సస్పెన్స్ క్రియేట్ చేస్తూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తోంది. ఇప్పటికే పొలిమేర 3అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నారు మేకర్స్. పొలిమేర 2ను పంపిణీ చేసిన వంశీ నందిపాటి భోగేంద్ర గుప్తాతో కలిసి పొలిమేర 3 నిర్మిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఫస్ట్ పార్టుకు నిర్మాతగా వ్యవహరించగా.. పొలిమేర 3కి భోగేంద్ర గుప్తా సహ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. ఈ చిత్రంలో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఫస్ట్ పార్టు, సెకండ్ పార్టు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాయి. మరి ఇదే జోనర్‌లో కొనసాగింపుగా వస్తోన్న త్రీక్వెల్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది చూడాలి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967